సంపుటి: 1 | సంచిక: 169 | పేజీలు: 6 | వెల: 2/- www.yaadharthavaadhi.in బుధవారం, 18 జనవరి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# మీడియాపై నియంత్రణ, ఒత్తిడి అధికమైంది

యువతను పెడదారి పట్టిస్తున్న కొన్ని మీడియా సంస్థలు

వరుణ్ గాంధీని ప్రేమతో కలుసుకొని కౌగిలించుకోగలను

ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లడం కన్నా తల నరుక్కోవడానికే ఇష్టపడతాను

జోడో యాత్రలో మీడియాతో రాహుల్ గాంధీ

## యాజమాన్యం గుప్పిట్లో జర్నలిస్టుల విధులు: రాహుల్

చండీఘడ్,జనవరి17 (యదార్థవాది) మీడియాలో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. నిర్మాణాత్మక విలువలతో వ్యవహరించాల్సిన మీడియా భావిత రాలను పెడదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. ప్రస్తుతం భారత్ జోడోయాత్ర పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో కొనసాగుతుంది. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ మీడియా నిర్మాణంపై విమర్శలు గుప్పించారు. మీడియాపై నియంత్రణ, ఒత్తిడి అధిక మైందని అన్నారు. జర్నలిస్టుల తప్పు లేదని, వారికి కూడా పరిమితులు ఉన్నాయని మిగతా 2లో..

# నడ్డాకు మరోమారు చాన్స్



2024 జూన్ వరకు అధ్యక్ష పదవి కాలాన్ని పొడిగించిన బీజేపీ కార్యవర్గం

ఆయన సారథ్యంలోనే వచ్చే ఎన్నికలు

మోడీ, నడ్డాలు మరిన్ని విజయాలు సాధించాలన్న అమిత్ షా

న్యూఢిల్లీ, జనవరి17 (యదార్థవాది) బీజేపీ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా పదవీకాలాన్ని ఏడాది పాటు పొడిగించారు. 2024 లోక్‌సభ ఎన్నికలతో పాటు ఈ యేడు జరిగే 9 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా జేపీ నడ్డా పదవీ కాలాన్ని 2024 జూన్ వరకు పొడిగిస్తూ ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. 2019లో బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన నడ్డా 2020లో పూర్తి కాలపు అధ్యక్ష పదవిని చేపట్టారు. వాస్తవానికి నడ్డా పదవీకాలం ఈ నెలలో పూర్తి కానుంది. తిరిగి నడ్డానే అధ్యక్షుడిగా కొనసాగించాలని కమలనాథులు మిగతా 2లో..

# పవన్‌పై పోటీకి సిద్ధం

సినీనటుడు అలీ



2లో..

## భారత్‌తో యుద్ధం చేసి నష్టపోయాం

- మోడీతో చర్చలకు పాక్ సిద్ధం
- తాము శాంతినే కోరుకుంటున్నాము
- లాహోర్‌లోనే దావూద్ ఉన్నట్లు ఎన్ఐఏకు సమాచారం



2లో..

లాహోర్,జనవరి17 (యదార్థవాది): భారత్‌తో జరిగిన మూడు యుద్ధాల తర్వాత పాక్ గుణపాఠం నేర్చుకుందని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అన్నారు. స్వాతంత్ర్యానంతరం జరిగిన మూడు యుద్ధాలతో పేదరికం, నిరుద్యోగం పెరిగిందే తప్ప తమ దేశానికి ఒరిగిందేమి మిగతా 2లో..



## కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

### ఇద్దరు ఉగ్రవాదుల హతం

శ్రీనగర్ జనవరి 17 (యదార్థవాది) జమ్మూకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బుద్గామ్ జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. బుద్గాం పట్టణంలోని కోర్టుకు సమీపంలో ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. అనుమానాస్పద వాహనాన్ని అడ్డుకునేందుకు ఆర్మీ అధికారులు, పోలీసులు యత్నించగా.. వాహనంలో ఉన్న ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారని అన్నారు. దీంతో ఆర్మీ అధికారులు ఎదురుకాల్పులు జరిపినట్లు తెలిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మరణించినట్లు వివరించారు. ఉగ్రవాదుల నుండి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు, సైన్యం బుద్గామ్‌లోని ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఉగ్రవాదులను పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

# దావోస్ వేదికగా తెలంగాణకు భారీ పెట్టుబడులు




## కేటీఆర్‌కు అరుదైన ఘనత

సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్స్ లిస్ట్‌లో టాప్

ప్రతిష్టాత్మక సంస్థలు హైదరాబాద్‌లో పెట్టుబడులకు అంగీకారం

తెలంగాణ పెవిలియన్‌లో ఐటీ మంత్రి కేటీఆర్



## స్కూటీతో కిలోమీటర్ ఈడ్చుకెళ్లిన దుండగుడు

బెంగళూరు,జనవరి17 (యదార్థవాది) ఢల్లీలో యువతిని కారుతో ఈడ్చుకెళ్లిన ఘటన మరువకముందే.. బెంగళూరులో ఇలాంటి ఉదంతం చోటు చేసుకుంది. పశ్చిమ బెంగుళూరులోని మగాడి రోడ్డులో ద్విచక్ర వాహనదారుడు ఓ వ్యక్తిని కిలో మిటర్ వరకు మిగతా 2లో..

# చివరి నిజాంకు నివాళి అర్పించిన కేసీఆర్



- శనివారం రాత్రి ఇస్తాంబుల్ లో కన్నుమూసిన ముకర్రమ్ జా
- రేపు మక్కా మసీదులో అంత్యక్రియలు
- నిజాం కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్

2లో..



## ఇదెక్కడి రాజకీయం?

- సిగ్గనిపించడం లేదా జగన్ రెడ్డీ? పెద్దిరెడ్డికి చంద్రబాబు ప్రశ్న
- ముస్లింలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న చంద్రబాబు
- పీలేరు పర్యటన ఫొటోలను షేర్ చేసిన టీడీపీ అధినేత

2లో..

## వరం

### కౌన్సిలర్ నాగయపల్లి సుజాత

**కీసర, జనవరి 17 (యదార్థవాది) :** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప నివాసి కె. వెంకటరావు అనారోగ్యంతో ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకుని స్థానిక కౌన్సిలర్ ని సంప్రదించగా వెంటనే స్పందించి కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సహకారంతో లబ్ధిదారునికి రూ.15 వేల రూపాయలు చెక్కును కౌన్సిలర్ మంగళవారం లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ అధికార ప్రతినిధి నాగాయపల్లి ( బిఆర్ఎస్) శ్రీనివాస్, 2వ వార్డు అధ్యక్షులు కన్నయ్య,వార్డు యువజన నాయకులు రవి మహిళా నాయకురాలు జయశ్రీ తదిరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సభను విజయవంతం చేయండి



**గార్ల, జనవరి 17(యదార్థ వాది) :** ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ ఇల్లందు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ పాషా మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 న బుధవారం ఖమ్మంలో జరగబోయే బిఆర్ఎస్ తొలిసభకు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు తెలంగాణ ఉద్యమానికి, తెలంగాణ సాధనకు పురుడుబోసిన చరిత్ర ఖమ్మం జిల్లాకు దక్కుతుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ గా అవతరించిన తరువాత మొదటి సభ ఖమ్మంలో నిర్వహించడం రానున్న రోజుల్లో బిఆర్ఎస్ విజయానికి సంకేతం అన్నారు. 70 ఏళ్లుగా కానరాని అభివృద్ధిని కేవలం 9 సంవత్సరాలలో సాధించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కి దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలలో అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాలనే బిఆర్ఎస్ పార్టీని స్థాపించారని అన్నారు. ఖమ్మంలో జరగబోయే బిఆర్ఎస్ తొలి సభ కు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిమంది తరలి వస్తున్నారని,మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కూడా ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నారని తెలిపారు ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు సభకు హాజరుకావాలని కోరారు.

## సీతంపాలెంలో కంటి వైద్య శిబిరం



**పాయకరావుపేట, జనవరి 17 (యదార్థవాది)** డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి మండలం సీతంపాలెం గ్రామంలో మంగళవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు.గుడిచర్ల వైద్యాధికారి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో ఆప్తమాలిక్ మజ్జి గణపతి రావు సుమారు 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 12 మందికి శస్త్ర చికిత్సలు, 48 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించారు.ఈ కంటి వెలుగు శిబిరాలలో శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని వచ్చే నెల ఆరో తేదీన ఆపరేషన్స్ చేయుటకు విశాఖపట్నం ప్రాంతీయ నేత్ర వైద్యశాలకు తరలిస్తామని కిషోర్ తెలిపారు.

## ముఖాదారిత హాజరుతో... రెండింతల పనిభారం



**విజయనగరం, జనవరి 17 (యదార్థవాది)** విజయనగరం జిల్లాలో ముఖాదారిత హాజరు నమోదు తో తమ పని భారం రెండింతలు పెరుగుతుందని ఫీల్డ్ సిబ్బంది ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు మంగళవారం తమతమ కార్యాలయాల్లో ముఖాదారిత హాజరు నమోదు చేసుకున్నారు. అయితే ఫీల్డ్ సిబ్బంది మాత్రం ఈ ముఖ ఆధారిత హాజరు వల్ల నానా అవస్థలు పడుతున్నారు. ఉదయం 10 గంటలకు కార్యాలయం కెళ్ళి హాజరు నమోదు చేసుకుని అక్కడినుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫీల్డ్ కి వెళ్ళి అక్కడ పని ముగించుకుని ముగింపు సమయము నమోదు చేసుకోవాలంటే తమకు పని భారం రెండింతలు పెరుగుతుందని వాపోతున్నారు. తమకు ఫీల్డ్ వద్ద ముఖాదారిత హాజరు నమోదు అయ్యేటట్టు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుకుంటున్నారు.

వైసిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జిల్లాలో ఉన్నందువలన సుధాకర్ రెడ్డి మెప్పుకోసం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శిస్తున్నారని పేద బడుగు బలహీన వర్గాల కోసం తన 45 ఏళ్ల రాజకీయ జీవితం సుధీర్ఘ సేవలు చేస్తూ ఉన్న మా నాయకుడిని రాజకీయ అర్హత లేని సుధాకర్ రెడ్డి విమర్శించడం మంచిది కాదన్నారు. మరోసారి ఇలా జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అంబేద్కర్ భావజాలాలతో పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మంత్రి పెద్దిరెడ్డి



ఆధ్వర్యంలో మా పేదలు అభివృద్ధి చెందుతున్నారని అలాంటి వారిపై దుష్ప్రచారాలు చేస్తే ఎన్నటికీ సహించమని హెచ్చరించారు టిడిపి నాయకులు ఇష్టానుసారంగా వైసీపీ పై తప్పుడు ప్రచారం చేస్తే సహించమన్నారు చంద్రబాబు నాయుడు హయంలోని మిధున్ రెడ్డి పై పోలీసులను పంపి తప్పుడు కేసులు పెట్టారని కనీసం కార్పొరేటర్ కూడా కానీ సుధాకర్ రెడ్డి కి మంత్రిని నిందించే అర్హత లేదని అన్నారు.

# దళిత టీచర్ పై దాడికి నిరసన

### సీఐటీయు ఆధ్వర్యంలో తహశిల్ కార్యాలయం ఎదుట ధర్నా



**మహబూబాబాద్, జనవరి 17 (యదార్థవాది)** నిజామాబాద్ జిల్లాలో కోటగిరి గ్రామం లోదళిత టీచర్ మల్లికార్జున్ ను కులం పేరుతో దూషించి గుడిలోకి తీసుకు పోయి బొట్టు పెట్టి గ్రామంలో విధుల్లో తిప్పి కొట్టి అవమాన పర్చిన బిజెపి రౌడీ మూఖలను వెంటనే అరెస్టు చేసి కరీంనగర్ లో కఠినంగా శిక్షించాలని, ఇలాంటి చర్యలను ప్రజాతంత్ర వాదులు ఖండించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసిల్దార్ నాగభవానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ దళితుడైన మల్లికార్జున్ కులం పేరుతో ఘోరంగా అవమానపరిచిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు వెంటనే నమోదు చేయాలని దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. వినాయక చవితి పండగకు చందాలు ఇవ్వలేదని కారణంతో మల్లికార్జున్ పై కక్ష పెంచుకొని అదును చూసి ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. మతం పేరుతో ప్రజల్లో చీలికలను తీసుకొచ్చి లబ్ధి పొందాలని చూస్తున్నారని వారు అన్నారు. సామాజిక న్యాయం దళితుల ఆత్మ గౌరవాన్ని రక్షించాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉందని అందుకే ఈ దాడిని ఖండిస్తూ సిఐటియు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన తెలిపారు. దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి శిక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట నాగన్న జిల్లా కోశాధికారి సమ్మెట రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు తోట శ్రీనివాస్, కుర్ర మహేష్, దుర్గారావు, గాడి పెల్లి శ్యామ్, బానోత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ నకిలీ ఏజెంట్ల పై చర్యలు ఏవి:కోటపాటి నరసింహానాయుడ



**నిజామాబాద్, జనవరి17 (యదార్థవాది) :**గల్ఫ్ లో ఉద్యోగాల పేరుతో కోట్లు వసూలు చేసిన ఘరానా మోసగాళ్ల ను కాపాడుతున్నది ఎవరు ? నిజామాబాద్ జిల్లాలో వందలాది మందిని మోసగించి, కోట్ల రూపాయలు దండు కొన్న గల్ఫ్ ఏజెంట్లు చిక్కెల స్వామి K S. ట్రావెల్స్ పేరుతో నిజామాబాద్ లో, షేక్ బషీర్ R. K ట్రావెల్స్ పేరుతో డిచ్ పల్లి లో ఆఫీసు లు పెట్టి స్వామి 300 మంది దగ్గర ఒక్కొక్కరి దగ్గర 80 నుండి 90 వేలు, బషీర్ 20 వేల నుండి 60 వేల వరకు 500 మంది దగ్గర వసూలు చేసి పరార్ అయ్యారు. బాధితులు ఆయా పోలీసు స్టేషన్ ల లో స్వయంగా ఫిర్యాదు చేశారు C.P నాగరాజు కి కూడా ఫిర్యాదు చేశారు. అంతేగాక జిల్లా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. మంత్రి స్వయంగా C. P తో మాట్లాడి బాధ్యులను అరెస్టు చేసి P.D యాక్ట్ కింద అదుపులోకి తీసుకొని బాధితులకు వారు చెల్లించిన డబ్బులు తిరిగి ఇప్పించాల్సిందిగా ఆదేశించి 10 రోజుల గడిచినప్పటికీ నిందితులపై చర్యలు అంతంత మాత్రమే తీసుకొన్నారు. బాధితులకు మాత్రం న్యాయం జరగలేదు .ఇంకొక వ్యక్తి విజయ శ్రీ దయాగ్నొస్టిక్ పేరుతో నిజామాబాద్ ఖలీల్వాడిలో దుకాణం పెట్టి 600 తీసుకొని మెడికల్ టెస్ట్ చేయాల్సిన చోట 5,600/- చొప్పున 500 మంది దగ్గర సుమారుగా 30 లక్షలు వసూలు చేశాడు అతనికి విదేశాలలో చెల్లుబాటు అయ్యే " గమ్ కా " మెడికల్ లైసెన్స్ కూడా లేదు ఏజెంట్లు బషీర్, స్వామి ల తో కుమ్మ క్కై అమాయకుల ను మోసగించాడు బాధితులు స్వయంగా అతని దుకాణం ముందు ధర్నా చేసి అతనిపై కూడా డిచ్పల్లి పోలీస్ స్టేషన్ లో మరియు C. P నాగరాజు కి ఫిర్యాదు చేశారు . కానీ అతన్ని ఎవరు రక్షిస్తున్నారో అంతు పట్టడం లేదు, నకిలీ ఏజెంట్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినందున గత నెల 30 వ తేదీన కోటపాటి నరసింహం నాయుడు ను చంపుతామని బెదిరించారు.నంబర్లతో సహా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో కోటపాటి స్వయంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు బెదిరించిన వాళ్లను గుర్తించలేదు కనీసం కేసు కూడా నమోదు చేయలేదు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న నిందితులను వెంటనే అదుపులోకి తీసుకొని PD. act అమలు చేసి కఠినంగా శిక్షించి, వారు వసూలు చేసిన ప్రతి పైసా రికవరీ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారు నకిలీ ఏజెంట్లు దొరకకుండా పారిపోతుంటే ఎన్కౌంటర్ చేయాల్సిందిగా పోలీస్ శాఖను మైగ్రేంట్స్ రైట్స్ & వెల్ఫేర్ ఫోరం అధ్యక్షుడు కోటపాటి నరసింనాయుడు కోరారు.

# చాకలి ఐలమ్మ స్మృతి వనం ఏర్పాటు చేయాలి

### తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి



**పాలకుర్తి, జనవరి 17 (యదార్థవాది) :** పాలకుర్తి నియోజకవర్గ కేంద్రం లో వీరనారి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరుతో స్మృతి వనం ఐదెకరాల స్థలంలో ఏర్పాటు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేష్ అన్నారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం లో చాకలి ఐలమ్మ స్మారక భవనం ముందు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం 2023 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం సమావేశానికి తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య అధ్యక్షత వహించగా. నరేష్ పాల్గొని మాట్లాడుతూ నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవన పోరాటం కొనసాగిస్తున్న రజకులకు ప్రభుత్వం రజకులు ధీమాగా బతికేలా కృషి చేయాలన్నారు. రజకులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి వృత్తి పనిని చేస్తున్నారని అనేకమంది చెరువులు, కుంటల వద్ద వృత్తి పని చేస్తున్నారని ప్రమాదాలు జరిగితే వారి భద్రత కోసం ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. రజకులకు స్వయం ఉపాధి కోసం విద్యుత్ ఇస్త్రీ పెట్టెలను లను ఇవ్వాలని ఉచిత విద్యుత్ పథకాన్ని ఎల్టి 2 నుండి 4 కు మార్చాలన్నారు. 50 ఏళ్లు నిండిన రజకులకు పెన్షన్ మూడు వేల రూపాయలు ఇవ్వాలని సామాజిక రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో రజకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని. ప్రభుత్వ దావకానలో. విద్యాసంస్థల్లో. హాస్టల్లో. దేవాలయాల్లో రజకులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ల సాధన కోసంఉద్యమాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మండల ఉపాధ్యక్షులు జ్యోతి యాదగిరి సహాయ కార్యదర్శి వేముల రాములు కోశాధికారి పోలాస సోమయ్యసభ్యులు చిట్యాల మధు చిట్యాల సురేష్ జ్యోతి అంజయ్య ఏలూరు వేణు కొన్నె యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ప్రచారానికి సోషల్ మీడియా

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



**ఖమ్మం, జనవరి 17 (యదార్థవాది) :** శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలు అందుబాటులోకి వచ్చాయని మారిన కాలంలో సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజా పోరాటాలను విస్తృత పర్చాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. మీడియాలో అనేక మార్పులు వచ్చాయని సోషల్ మీడియా ఇప్పుడు ప్రధాన భూమిక పోషిస్తుందని దానిని ప్రజాపోరాటాలకు,పార్టీ ప్రచారాలకు అన్వయించుకోవాలని ఆయన కోరారు.సిపిఐ సోషల్ మీడియా విభాగం సమావేశం మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో యర్రాబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ, బిజెపి లేదా ఇతర సంస్థలు సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతున్నాయని లేనిది ఉన్నట్లుగా ఉన్నది లేనట్లుగా ప్రచారం చేస్తూ ప్రజలకు తప్పుడు సంకేతాలను ఇస్తున్నాయన్నారు.బిజెపి సోషల్ మీడియా విభాగం వామపక్ష బావజాలంపై విషం కక్కుతుందని ఇటువంటి విష ప్రచారాలను ఎదుర్కొనేందుకు వామపక్ష భావజాలం కలిగిన వ్యక్తుల మధ్య పరస్పర సమాచార మార్పిడి అవసరం అన్నారు.పార్టీ కార్యక్రమాలు ఇతరత్రా ప్రచారాలకు సోషల్ మీడియాను వేదిక చేసుకోవాలన్నారు. విలువైన సమాచారాన్ని అతి తేలికగా పార్టీ సభ్యులు, కార్యకర్తలతో పాటు ప్రజలకు చేరవేయడం, మతోన్మాద ప్రచారాలపై ధీటుగా స్పందించేందుకు ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను వేదిక చేసుకోవాలన్నారు.వేలాది మంది సభ్యులను సోషల్ మీడియాకు అనుసంధానం చేయడం ఈ పని మరింత సులువు అవుతుందని భవిష్యత్తు మొత్తం సాంకేతికతతో కూడిన ప్రచారం జరగనుందని సాంబశివరావు తెలిపారు. ఆర్ఎస్ఎస్ బావజాలంతో నిండిన బిజెపికి వామపక్ష బావజాలానికి నిరంతర పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ఈ దేశంలో బిజెపిని తుదముట్టించేంత వరకు పోరాట పంథా అనుసరించాల్సిందేనని ఆయన స్పష్టంచేశారు. సోషల్ మీడియాకు సంబంధించి కొంత మందికి తర్ఫీదును ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు,సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జి తోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



**రామచంద్రపురం, జనవరి 17 (యదార్థవాది)** భారతి నగర్ డివిజన్ ఎం.ఐ.జి కాలనీలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, నాణ్యమైన విద్యుత్ అందించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ ట్రాన్స్కో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి స్థానిక కార్పొరేటర్ సింధు వినతి పత్రం అందించారు. మియాపూర్ లోని శేరి లింగంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో విద్యుత్ సమస్య లపై విద్యుత్ ట్రాన్స్కో డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీనివాస్ రెడ్డి తో ప్రత్యేక సమావేశం లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరేకపుడి గాంధీ తో కలిసి పాల్గొన్న భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఈ సమావేశం లో ఎం.ఐ.జి కాలనీ లో విద్యుత్ సమస్య గూర్చి వివరించారు. విద్యుత్ సమస్యలు తెలుపుతూ సింగల్ ఫేస్,3 ఫేస్ సమస్యలు, కరెంట్ కోతలు,హెచ్చు తగ్గుదల గురించి,5 అదనపు ట్రాన్స్ఫార్మర్స్, ఏబి స్విచేస్, 11కేవీ కేబుల్ కు ప్రతిపాదన పెట్టి వినతి పత్రం ఇచ్చి అధికారులకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి కోరారు.సంబంధిత అధికారులు స్పందిస్తూ ఎం.ఐ.జి కాలనీ లో విద్యుత్ సమస్యల పై ప్రత్యేక చొరవ తీసుకుని నెల లోపు ఇచ్చిన ప్రతిపాదనలు మంజూరు చేసి సమస్య పరిష్కరిస్తామని అన్నారు.అలాగే కాలనీ లో విద్యుత్ తీగల పై చెట్ల కొమ్మలు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుండటంతో చెట్ల కొమ్మలను తొలగించాలని కోరారు.

## కిరాండోల్ ట్రైన్ కు తప్పిన ప్రమాదం



**విశాఖపట్నం, జనవరి 17 (యదార్థవాది) :** విశాఖ కిరాండోల్ ప్యాసింజర్ ట్రైన్ కు మంగళవారం ఉదయం పెను ప్రమాదం తప్పింది. కాశీపట్నం సమీపంలోని శివలింగపురం వద్ద రైలు పట్టాలు తప్పడంతో ఒక భోగి పక్కకు ఒరిగింది. లోకో పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో ప్రయాణికులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. రైల్వే సిబ్బంది చేరుకొని మరమ్మతులు చేపడుతున్నారు.విశాఖ స్టేషన్ నుంచి మెడికల్ ఎమర్జెన్సీ సిబ్బంది ఘటనా స్థలానికి బయలుదేరారు.

## మానవ హక్కుల సహాయ కార్యదర్శిగా శివ



**విశాఖపట్నం, జనవరి 17(యదార్థ వాది) :** మానవ హక్కుల జిల్లా సహాయ కార్యదర్శిగా అనంతపురం మండలం గంబీరం పంచాయతీ కల్లివాని పాలెం కాలనీకి చెందిన దళాయి శివప్రసాద్ ఎల్లారావు ఎంపికయ్యారు. దళాయి శివ ఓ ఎస్ జి ఫౌండేషన్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తలసేమియా పిల్లలకు గర్భిణీలకు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేవారు. పలువురు మహానుభావుల పుట్టినరోజులు వర్ధంతుల సందర్భంగా రక్తదాన శిబిరాలు,సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం,కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆసరాగా నిలవడం తదితర కార్యక్రమాలు విరివిగా చేపట్టి అందరి మన్ననలు పొందారు. ఈ మేరకు జాతీయ మానవ హక్కుల సంక్షేమ సమితి శివ సేవలను గుర్తించి జిల్లా మానవ హక్కుల సహాయ కార్యదర్శిగా నియామక పత్రం అందజేశారు. ఈ మేరకు శివ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు మరింత విస్తృత స్థాయిలో చేపడుతానన్నారు.

## కాలువ పనులను పరిశీలించిన ఏపీవో



ఎచ్చెర్ల జనవరి 17 (యదార్థవాది) శ్రీకాకుళం జిల్లా రేగిడి మండలం శిర్లాం సమీపంలోని తోటపల్లి కాలువ పనులను ఏపీవో బత్తుల హరినాథ్ మంగళవారం పరిశీలించారు.ముందుగా మాస్టర్ తనిఖీ చేశారు. కొలతల ప్రకారం పని చేసినట్లయితే రూ. 257 వస్తుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఎన్ ఎం ఎమ్మెస్ యాప్ పనిచేసిన వేతనదారుల హాజరు ఫోటోలు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని సూచించారు. అలా చేస్తేనే వేతనాలు వస్తాయని తెలిపారు.

## నేడు రైతుబంధు సమావేశం



**గార్ల, జనవరి 17(యదార్థ వాది) :** యాసంగి పంటకు పెద్దచెరువు ద్వారా నీరందించేందుకు బుధవారం మధ్యాహ్నం పెద్ద చెరువు వద్ద రైతులతో సమావేశం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఈ రాము మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 6న రైతులతో నిర్వహించిన సమావేశంలో రైతులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడంతో వాయిదా వేయడం జరిగిందని పెర్కొన్నారు. ఈసమావేశానికి ఇరిగేషన్ ఏఈ వంశీ హజరు కానున్నారని రైతులు మద్యాహ్నం సకాలంలో హజరై సమావేశం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రైతులకు ఏరువాక కేంద్రం సూచనలు



వేములవాడ జనవరి17 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని తడగొండ గ్రామంలో మంగళవారం చెపూరి లక్ష్మణ అనే రైతు పొలంలో మొగి పురుగు ఉధృతిని గమనించి నివారణ కొరకు రైతులకు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రాజేంద్రప్రసాద్ పలు సూచనలు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో ప్రధాన సమస్య అయిన కాండం తొలిచే పురుగు మొగి పురుగు తెల్ల కంకి ఊసపోటు ఊసతిరుగటం ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, నారుమడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే మొవ్వలు ఎండి చనిపోతాయని, అంకురం నుండి చిరు పొట్ట దశలో ఆశిస్తే ఈనిన తర్వాత తెల్ల కంకులు బయటకి వస్తాయని,ఆలస్యంగా లేదా ముదురు నారు నాటడం, కరువు పరిస్తితులు,తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి, సూర్య రశ్మి రోజుకు 7 గంటల కంటే ఎక్కువ ఉంటే ఈ పురుగు ఆశించడానికి అనుకూలమన్నారు. ముఖ్యంగా యాసంగి వరి పైరులో ఎక్కువగా ఆశిస్తుందని,ముదురు గోదుమ ఎండుగడ్డి పసుపు రంగులో ఉన్న ఆడ పురుగుల ముందు జత రెక్కలపై నల్లటి మచ్చ కలిగి ఉంటాయని, గోదుమ రంగు వెంట్రుకలతో కప్పబడిన గ్రుడ్ల సముదాయం చిన్న గోదుమ రంగు ముద్దవలె ఆకు కొనలపై లేదా కాండం మీద కనబడుతుందన్నారు. తెలుపు గోదుమ రంగులో ఉండే పిల్ల పురుగుల (లార్వా) ఎదిగిన తర్వాత నారింజ పసుపు రంగు తల కలిగి ఉంటుందని,నారు పీకే వారం రోజుల ముందు 2 గుంటల (200 చదరపు మీటర్ల) నారు మడికి 800 గ్రాముల కార్బోఫ్యురాన్ 3 జి గుళికలను చల్లి నీటిని ఆ మడిలోనే ఇంకేటట్లు చేయాలన్నారు. ముదురు నారు నాటేటప్పుడు నారు కొనలను తుంచి నాటాలని,పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యురాన్ 3 జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున లేదా ఎసీఫేట్ 75 ఎస్. పి. 1.5 గ్రా. లేదా కార్తాప్ హైడ్రో క్లోరైడ్ 50 ఎస్. పి. 2 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచ్చికారి చేయాలని, అంకురం నుండి చిరు పొట్ట దశలో తప్పని సరిగా కార్తాప్ హైడ్రో క్లోరైడ్ 4 జి గుళికలు ఎకరాకు 8 కిలోలు లేదా క్లోరాం త్రనిలిప్రొల్ 0.4 జి గుళికలు 4 కిలోలు లేదా కార్తాప్ హైడ్రో క్లోరైడ్ 50 ఎస్. పి. 2 గ్రా. లేదా క్లోరాంత్రనిలి ప్రొల్ 18.5 ఎస్. పి. 0.3 మి. లీ. లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ పురుగు లార్వాలు ఆశించిన ఆకులు పిలకలు ఎండి పోయి పీకగానే సులభంగా వస్తాయని, గుర్తించిన వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ పరిశీలనలో మండల వ్యవసాయ అధికారి ప్రణీత తడగొండ గ్రామ సర్పంచ్ రమేష్,రైతులు పాల్గొన్నారు.

# దేశం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుంది

**లక్షలాది మందితో ఖమ్మం సభ**
**ఖమ్మం సభతో దేశ రాజకీయాల్లో పెను మార్పులు : కేశవరావు-నామ**



**ఖమ్మం జనవరి 17 (యదార్థవాది)** నేడు దేశం యావత్ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందని బీఆర్ఎస్ పార్ల మెంటరీ నాయకుడు కె. కేశవరావు,బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వర రావు పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మంలో సభా వేదికను సందర్శించి,క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు విలేక రులతో మాట్లాడుతూ,దేశం అబ్బుర పడేలా ఖమ్మం సభను ప్రజల మద్దతుతో బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నా మని చెప్పారు. కనీవినీ ఎరుగని రీతిలో సభ ఉంటుందని,విస్తృతమైన ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఈ సభ ద్వారా బీఆర్ఎస్ ఎజెండాను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లి దేశ రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టిస్తామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తామని అన్నారు.ప్రజల మద్దతుతో రాష్ట్రంలో బీఆర్ఎస్ దే మళ్లీ అధికారమని కేశ వరావు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.ఖమ్మం సభ దేశానికి దిక్సూచిగా మారుతుందన్నారు.5 లక్షల మందితో నిర్వహించే ఖమ్మం సభ ప్రజా, రైతు వ్యతిరేక కేంద్ర పాలకులకు చెంప పెట్టులా ఉంటుందని అన్నారు.ఈ సభ దేశ రాజకీయాల్లో పెను మార్పులను ఆవిష్కరిస్తుందని నామ,కేశవరావు అన్నారు.విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్,రాజ్యసభ ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, దామోదరరావు,వెంకటేష్ నేత, సురేష్ రెడ్డి,రాష్ట్ర విద్య, సంక్షేమం కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

**కేకేకు శాలువతో సన్మానం**

సభలో పాల్గొనేందుకు ఖమ్మం వచ్చిన బీఆర్ఎస్ పార్ల మెంటరీ నాయకుడు కె. కేశవరావుకి, దామోదర రావుకు,సురేష్ రెడ్డి, వెంకటేష్ నేత,వద్దిరాజు రవిచంద్రకు ఘన స్వాగతం లభించింది.ఎంపీ నామ నాగేశ్వరరావు స్వగృహానికి చేరుకున్న వారికి ఎంపీ నామ స్వాగతం పలికి, వారిని శాలువతో ఘనంగా సన్మానించారు.



## సుంకులమ్మకు వెండి ఆభరణాలు

**చిన్నంబావి జనవరి17 (యదార్థవాది)** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామంలో నూతనంగా పునర్నిర్మించిన సుంకులమ్మ అమ్మవారికి అదే గ్రామానికి చెందిన లొంకవారి కుటుంబ సభ్యులు వెండి ఆభరణాలు బహుకరించారు. పసుపు కుంకుమ భరణి తోడుగు వంటివి వెండితో చేయించి అమ్మవారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ భక్తులు లొంక శేషమ్మ లొంక నాగేశ్వర్ రెడ్డి బోయ్య రమణయ్య లొంక హేమారెడ్డి ఆడపడుచులు చిన్నారులు అమ్మవారి వేషధా రులతో భజన కోలాటాలతో అమ్మవారి ఆభరణాలు ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బసవ డైరీని ఆవిష్కరించిన ఎన్విఎస్ఎస్



**రామంతపూర్, జనవరి 17 (యదార్థవాది)** రామంతపూర్ వీరశైవ లింగాయత్ సమాజం 2023-బసవ డైరి నీ బిజెపి రాష్ట్ర ఉపాధ్య క్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ ఆవిష్క రించారు. కార్యక్రమంలో అధ్యక్షులు కోట గుండప్ప, ప్రధాన కార్యదర్శి సంకూరి కుమారస్వామి, ట్రెజరర్ కంట్లం శివకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరుకుల శంకర్, కార్యదర్శి బెత్తాల శ్రీనివాస్, దడువాయి హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా వారోత్సవాలు

**వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలి : డిఎస్పీ సైదులు**



**పెద్ద శంకరంపేట జనవరి 17 (యదార్థవాది)** పెద్ద శంకరంపేట్ మండలంలోని 161 జాతీయ రహదారి కోలపల్లి టోల్ ప్లాజా వద్ద మంగళవారం ఏర్పాటుచేసిన జాతీయ రహ దారి భద్రత వారోత్సవాలలో భాగంగా అవగాహన సద స్సు కార్యక్రమంలో మెదక్ డిఎస్పి సైదులు పాల్గొన్నా రు. ఈ సంద ర్భంలో ఆయ న మాట్లాడు తూ కెఎన్ఆర్ నిర్వహిస్తున్న ఈ జాతీయ రహదారి భద్రత వారోత్స వాలు ప్రయాణికులకు ఎంతో మేలు చేస్తాయని ఈ మంచి కార్యక్రమానికి నన్ను పిలవడం గర్వంగా ఉందన్నారు. ప్రయాణికులు ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని టూ వీలర్స్ వెహికల్ వాళ్లు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని టూ వీలర్ వెహికల్ పై ఇద్దరు తప్ప ఎక్కువమంది ప్రయాణం చేయకూడదని ఆయన తెలిపారు. ఫోర్ వీలర్ వెహికల్స్ వారు సీట్ బెల్ట్ పెట్టుకొని వాహనాన్ని నడపాలని మద్యం సేవించరాదని రోడ్డుపై సిగ్నల్ ను తప్పనిసరిగా పాటించాలని ఆయన వివరిం చారు. ప్రయాణికులు రాంగ్ రూట్ ను ఎంచుకోవ ద్దని అవి ఎంచుకోవడం వలనే ప్రమాదాలు సంభవి స్తున్నాయని సిగ్నల్ వచ్చినప్పుడు బండి నెమ్మదిగా నడపాలని రహదారిపై పెట్టిన సిగ్నల్స్ ను రూల్స్ పాటించాలని వివరించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు కేఎన్ఆర్ ఏర్పాటుచేసిన 1033 అంబులెన్స్ కు ఫోన్ చేసి సమాచార అందిం చాలని వివరించారు. అనంతరం మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన వ్యాసరస పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజే శారు.. ఈ కార్యక్రమంలో పిడి మధుసూదన్ రావు, కెఎన్ఆర్ ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి, వసుంధర ,కేఎన్ఆర్ సమస్త మేనేజర్ మొయినుద్దీన్, కెఎన్ఆర్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా కాలనీల అభివృద్ధి

**ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



**మల్కాజిగిరి జనవరి 17 (యదార్థవాది)** ప్రణాళిక బద్ధంగా కాలనీలు అభివృద్ధి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మంగళవారం ఆయన మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్ కే హెచ్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశా నికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా తమ కాలనీలో నెలకొన్న స్థానిక సమస్యలను ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నారు. కాలనీ లో రోడ్లు పెండింగ్ లో ఉన్నాయని ఇకనైనా వీటిని పూర్తి చేయాలని కాలనీ వాసులు కోరారు. కమ్యూనిటీ హాల్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమ స్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ,వెంటనే కాలనీలో యుజీడి నిర్మాణం కోసం వాటర్ వర్క్స్ ఎండీ దానకిషోర్ తో ఫోన్ లో మాట్లాడి రూ 20 లక్స్ నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే, పార్క్ ను పరిశీలిం చారు. ఈ సందర్భంగా అనంత రం ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికే తాను నేరుగా వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, కాలనీ ప్రజలను క లుసుకుంటున్నాన ని చెప్పారు. స్థానికులు తనకు చెప్పిన సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధి కారులను ఆదేశించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్ర మంలో డిఈ మహేష్ ఏఈ మధురిమ నాయకులు అమినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## సారపాకలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సారపాక జనవరి 17 (యదార్థవాది)** భద్రాద్రి- కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్లో 2004-05లో పదవ తరగతి చదువుకుని ఇప్పుడు వివిధ ప్రాంతాల్లో స్థిరప డిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమంలో పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఫాదర్ అజయ్, అప్పటి ఉపాధ్యాయులు, ఎస్ ప్రభాకర్, సులేమాన్ ఫణి కుమార్ హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫాదర్ అజయ్ మాట్లాడుతూ స్కూల్ అంటే విద్యార్థుల సెకండ్ హౌస్ అని అన్నారు. విద్యార్థులు ఎంత దూరం వెళ్లిన, ఎన్ని పదవు లను అధిరోహించిన తాము చదువుకున్న పాఠశాలను, చదువు చెప్పిన గురువులను మరవకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న, నాగేశ్వరావు, ప్రేమ్, అలేఖ్య,రమ్య,సంయుక్త, వైయస్ చౌదరి, బి.రమేష్, వెంకటేష్, ఆదర్శ్, రమేష్, ధర్మ, వాసు, తిరుపతి, శ్యామ్, వై. రాము, నవీన్, రాకేష్ పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల నియామకం



**రామడుగు జనవరి17 (యదార్థవాది)** కాంగ్రెస్ పార్టీ రామడుగు మండల అధ్యక్షులు బొమ్మరవెల్లి తిరుపతి ముదిరాజ్ ఆధ్వర్యంలో మండలంలోని చిప్పకుర్తి రామచంద్రపూర్ గోపాల్ రావు పేట గ్రామాల్లో నూతన గ్రామ కమిటీల ఎన్నికలను మంగళవారం నిర్వహించారు. ఎన్నికల్లో చిప్పకుర్తి గ్రామ శాఖ అధ్యక్షులుగా కొడిమ్యాల సత్యనారాయణ, రామచంద్రపూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎడవెల్లి అంజయ్య, గోపాల్ రావు పేట అధ్యక్షు లుగా రేణికుంట రామస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా మహిళా సెల్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కాడ శంకర్, మాజీ మండల అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు మామిడాల నాగరాజు సీనియర్ నాయకులు రాజేష్ ఖన్నా, మొలుగూరి శేఖర్, రంగన్న మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మాత శిశు ఆసుపత్రిలో జనరిక్ మందుల దుకాణం




**వనపర్తి జనవరి17 (యదార్థవాది)** తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ యూత్ జూనియర్ రెడ్ క్రాస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ మియ్యాపూర్ రమేష్ వనపర్తి ఎంసిహెచ్ మాత శిశు ఆరోగ్య ఆసుపత్రి అవరణంలో మంగళవారం రెడ్‌క్రాస్ జెనరిక్ మందుల దుకాణాన్ని పరిశీలించి నిర్వాహణ చాలా బాగుందని అభినందిచారు. జెనరిక్ మందుల దుకాణం ఆవరణలో మొక్కను నాటారు. నిస్వార్ధ సంస్థ సభ్యుడు బి.నరేష్ పుట్టినరోజు సందర్భంగా బి.నరేష్ ఎస్.అరవింద్,పి.రాజశేఖర్, ఆర్.హరికృష్ణ, ఎం.గణేష్ రక్త దానం చెయ్యడం జరిగింది. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు నిస్వార్ధ సంస్థ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఖాజా ఖుతుబు ద్దీన్, కొల్లాపూర్ రెడ్ క్రాస్, కో-ఆర్డినేటర్ శ్రీ కాంత్,ఫార్మసిస్టులు పరశురాం, కుమారి,నస్రీన్, రమావత్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చిన్నంబావి... ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో క్రీడా పోటీలు

**చిన్నంబావి జనవరి 17 (యదార్థవాది)** మండల అధికారులు ప్రజా ప్రతిని ధులు ఎంపీపీ,జెడ్పీటీసీ,సర్పంచులు, ఎంపీటీసీ లు జర్నలిస్టులు పాల్గొనే మండల స్థాయి క్రికెట్, కబడ్డీ, చెస్, క్యారం బోర్డ్, టోర్నమెంట్ ను విజయ వంతం చేయండి. క్రీడా పోటీలను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నంబావిలో నిర్వహిస్తున్నారు. అవుట్ డోర్ గేమ్స్ క్రికెట్, కబడ్డీ ప్రథమ, ద్వితీయ నగదు సిల్డ్ బహుమతులు. ఇండోర్ గేమ్స్ చెస్, క్యారం బోర్డ్ ప్రథమ,ద్వితీయ నగదు సిల్డ్ బహుమతులను అందజేస్తారని, క్రీడా పోటీలలోప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగడి కృష్ణారెడ్డి**

**రామడుగు, జనవరి17 (యదార్థవాది)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను అందరికి తెలియజేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు, గంగాధర, చొప్పదండి రూరల్, చొప్పదండి పట్టణ మండలాల శక్తి కేంద్రాల ఇంఛార్జిల సమావేశాన్ని రామడుగు మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో మంగళవారం నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు గంగడి కృష్ణారెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బూత్ కార్నర్ మీటింగ్ నిర్వహించాలని సూచించారు. బూత్ కార్నర్ మీటింగ్ లలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల గురించి తెలియజేయాలని సూచించారు. బూత్ లలో ఉన్న సమస్యలను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభక్క, పార్లమెంట్ కన్వీనర్ బోయిని పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల ప్రభాకర్ యాదవ్, జిల్లా కోశాధికారి వైద రామనుజం, చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్, మండల అధ్యక్షులు ఒంటెల కర్నాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, ఉప్పు రామకిషన్, శక్తి కేంద్రాల ఇంఛార్జి లు తదితరులు పాల్గొన్నారు.





## రాజన్న గోశాల నుండి కోడెల తరలింపు

**వేములవాడ, జనవరి17 (యదార్థవాది)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం గోశాల నుండి శివలింగం గోశాల సేవ సంఘం విశ్వనాథ్ పూర్ గ్రామం,స్టే షన్ గన్పూర్ మండలం,జనగాం జిల్లా వారికి 20 కోడెలు,శ్రీ గోమతి గోశాల వెల్ఫేర్ సొసైటీ దంతు లపల్లె గ్రామం,మండలం మహబూబాద్ జిల్లా గోశాలకు 20 కోడెలు వితరణ చేయడం జరిగింది. ఈ గోశాల తరలింపు కార్యక్రమంలో ఏ ఓ బి. శ్రీనివాస్సూపరింటెండెంట్ జి. నరసింహమూర్తి,సీ నియర్ అసిస్టెంట్ వి. శ్యాం,రికార్డు అసిస్టెంట్ జి. శంకర్ పాల్గొన్నారు.

# దశల వారీగా సమస్యల పరిష్కారం

**ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు**

**అల్వాల్, జనవరి 17,(యదార్థవాది)** దశల వారీగా సమస్యలను పరిష్కారం చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు అన్నారు. మంగళవారం ఆయన వెంకటాపురం డివిజన్ పరిధిలోని వెస్ట్ వెంకటాపురం దినకర్ నగర్ లలో పర్యటించి కాలనీ వాసులును సమస్యలు అడిగి తెలుసు కున్నారు. యుజీడి, రోడ్ల సమస్యలను పరిష్కరిం చాలని ఈ సందర్భంగా కాలనీ వాసులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ ప్రజలు తనకు చెప్పిన సమస్య లన్నీ పరిష్కారం చేస్తానని హామీ నిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ సబిత, ఈఈ రాజు , డిఇఇ లు కార్తీక్, ప్రశాంతి,ఏ.ఇ అరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్, కాలనీ వాసులు విజయ్ కుమార్ గౌడ్, అమర్ నాథ్, కృష్ణారావు, సూర్య కిరణ్, హరి, చైతన్య వెంకటయ్య, నర్సింహ వెంకట కృష్ణతో పాటు బీఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దినకర్ నగర్ లో**

13 డివిజన్ దినకర్ నగర్ లో మౌలిక వసతులపై కాలనీ వాసులతో చర్చించిన స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హనుమం తరావు దినకర్ నగర్ లోని పార్కులో మమేకమై ముఖ్యంగా డ్రైనేజీ పనులు అంతర్గత రోడ్లపై పై అధికారులతో మాట్లాడారు. 135 డివిజన్ ను అభివృద్ధి చేయడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాలనీవాసులు విజయ కుమార్ గౌడ్ ,అమర్నాథ్, సూర్య కిరణ్, కృష్ణరావు, స్థానిక నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, టీవీ భాస్కర్, ప్రభాకర్ ,మోసిన్, సంతోష్, లక్ష్మణ్, శీను, కిట్టు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.